www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023
5
వైఎస్ఆర్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విజయ్

ప్రజాశక్తి - కడప

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్య క్షులుగా పెండ్లిమర్రి మండలం నందిమండలానికి చెందిన విజయ్ సుశీల్ కుమార్ నియమి తులయ్యారు. రాష్ట్ర పార్టీ కేంద్రం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేలకు అంగన్వాడీల నిరసన సెగ

- చెవిలో పువ్వులు, ఒంటి కాలిపై నిల్చుని వినూత్నంగా నిరసన
- 16వ రోజు కొనసాగిన సమ్మె

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తూనే ఎమ్మెల్యేల ఇళ్లు, కార్యాలయాలను ముట్టడించారు. ఒంటికాలిపై, చెవులు మూసుకుని, చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

కడప : డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగన్‌వాడీకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయమంటే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఇలాంటి తాటాకు చప్పళ్లకు అదరం..బెదరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ స్పష్టం చేశారు. బుధవారం సమ్మెలో భాగంగా సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీగా డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. క్యాంపు గేటు ఎదుట నిరసన చేట్టారు. అంగన్‌వాడీలు తమ గోడు వినిపించుకునేందుకు డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయాని వస్తే ఆయన అందుబాటులో లేరు. అంగన్‌వాడీలు క్యాంపు కార్యాలయం ఎదుట ఎండను సైతం లెక్క చేయకుండా రోడ్డుపై బైటాయించారు. ఆందోళన విషయం డిప్యూటీ సిఎం దృష్టికి అధికారులు తీసుకువెళ్లినా ఆయన అంగన్‌వాడీల గోడు వినేందుకు రాలేదు. దీంతో గంటన్నర పాటు ఆందోళన చేసిన అంగన్‌వాడీలు చివరకు డిప్యూటీ సిఎం పిఎకి వినతి పత్రం అందజేసి వెనుదిరిగారు. నిరసనలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు ప్రసంగించారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకుల ఎం.పి.అంజనీదేవి, వినీల, నాగలక్ష్మి, పద్మ, సంటెమ్మ, స్వర్ణ, కృష్ణవేణి పాల్గొన్నారు. **జమ్మలమడుగు:** పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కార్యాలయాన్ని అంగన్వాడీలు సిఐటియు నాయకులతో కలిసి ముట్టడించారు. కార్యక్రమంలో యూనియన్ జమ్మలమడుగు ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నరసమ్మ, దస్తగిరమ్మ, కార్యకర్తలు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **మైదుకూరు:** పట్టణంలోని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కార్యాలయాన్ని అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కార్యాలయంలో లేకపోవడంతో కాసేపు కార్యాలయం వద్ద బేటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అంగన్వాడీ శిబి రాన్ని సందర్శించి అంగన్వాడీ కార్యకర్తల నుంచి వినతిపత్రం తీసుకోవాలని, లేని పక్షంలో ఎమ్మెల్యే ఎక్కడ ఉంటే అక్కడకి వెళ్లి తమ నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, సిఐటియు నాయకులు జహింగిర్ భాష, అంగన్వాడీ నాయకులు ధనలక్ష్మి, చెన్నమ్మ, భారతి, శోభ, రామ తులసి పాల్గొన్నారు. **వేంపల్లె :** అంగన్వాడీ మహిళాలు తమ పిల్లలను తీసుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చెవులు మూసుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సరస్వతి, లలితా, సావిత్రి, శైలజాలు పేర్కొన్నారు. వేంపల్లె, వేముల, చక్రాయపేట మండలాల అంగన్వాడీ మహిళాలు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** సమస్యలను పరిశీలించాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఒంటి కాలిపై చేతులు జోడించి మొక్కుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ ఇంటిముందు బైఠాయించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంట నే తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ ఎమ్మెల్యే రాచమల్లుకు వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు చీర-సారే పంచిన కుటుంబం తమదని, రిటైర్మెంట్ నాడు రూ.50 వేలు రూ.రెండు లక్షలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేసిన వ్యక్తి తానని పేర్కొన్నారు. అంగన్వాడీలకు వస్తున్న జీతభత్యాలు సరిపోవు అనటం తన వ్యక్తిగత అభిప్రాయంగా పేర్కొంటూ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమేనని తెలిపారు. **చాపాడు :** తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సామరస్యంగా నిరసన దీక్ష చేపడుతున్న అంగన్వాడీలు రోజుకు ఒక వినూత్న పద్ధతిలో దీక్షను కొనసాగిస్తున్నారు. మడూరులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీలు సుజాత, కార్యకర్తలు పాల్గొన్నారు. **కొండాపురం:** తమ సమస్యలు పరిష్కరించండంటూ అంగన్వాడీలు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని చుట్టుముట్టారు. ప్రభుత్వం ప్రజలందరికీ అండగా ఉందని చెప్పున్నారనీ, అంగన్వాడీల విషయంలో న్యాయం చేయడం లేదంటూ వాపోయారు. సమస్యలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సంక్షేమంతో పాటు అంగన్వాడీల సంక్షేమం కూడా కచ్చితంగా చేపడతామని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా సరిగా లేకపోవడంతో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడానికి, వేతనాలు పెంచడానికి మరికొంత సమయం కావాలని కోరారు. అంగన్వాడీలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మద్దతు తెలియజేశారు. అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. **పోరుమామిళ్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కొనసాగుతోంది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్, నాయకులు చిన్నయ్య, ఓబులాపురం విజయమ్మ, వినోద, మేరి, దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ, రేణుకమ్మ, రమాదేవి, లక్ష్మీదేవి, అంజనమ్మ, సుధా, స్వాతి పాల్గొన్నారు. **దువ్వూరు :** సమస్యలు పరిష్క రించాలని కోరుతూ జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులుకు అంగన్వాడీలు వినతిపత్రం సమర్పించారు. **బద్వేలు :** అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ నిర్వ హించారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద బైఠా యించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు కొండయ్య, ఓబులేసు, రాజగోపాల్, కదిరయ్య, చిన్ని, ఆదిల్, సురేంద్ర, ఇమా న్యుల్, గిలి రాయప్ప, అనంతమ్మ, రత్నమ్మ, గౌతమి, మొక్షమ్మ, బాలమ్మ, నాగమ్మ, సుభాషిని, ఉషానమ్మ, విజయమ్మ, శోభాదేవి, సుభద్ర, జయప్రదమ్మ, రాధమ్మ, రత్నమ్మ, తులసమ్మ, కళావతి, సుభాషిని, వాణి, వసంత, సరోజనమ్మ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** అంగన్వాడీలు నిడుజివ్విలోని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. ఎమ్మెల్యే ఇంటి ఎదుట తమ నిరసన తెలియజేశారు. ఎమ్మెల్యేకు,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు ఆపమన్నారు. ఎమ్మెల్యే లేకపోవడంతో ఆయన ఎంపిపి లక్ష్మీదేవికి వినతిపత్రాన్ని అందించారు.

కొండాపురం : ఎమ్మెల్యేను చుట్టుముట్టిన అంగన్వాడీలు

పులివెందుల : ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

హామీల అమలు కోసం రాజీలేని పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ - మోకాళ్లపై నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కడప అర్బన్

మున్సిపల్ కార్మికులు హామీల అమలు కోసం రాజీలేని పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కాలంలో దేశ ప్రజలను కాపాడింది పారిశుధ్య కార్మికులేనని తెలిపారు. జాతీయ కార్మిక లేబర్ కమిషన్ నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తెలిపారు. కార్మికులు ఆరు నెలల కాలం వరస క్రమంలో ప్రభుత్వ రంగ, ప్రభుత్వ అనుబంధంగా ఉన్న సంస్థల్లో పని చేస్తే వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వెట్టి చాకిరీ కిందికి వస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉలుకు పలుకు లేకుండా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజల ఓట్లతో ఎన్నుకున్న ప్రభుత్వాలు, ఎన్నికైన పాలకులు దీనిని విస్మరించి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 2024 జరగబోవు ఎన్నికల్లో ప్రజలు, కార్మికులు కలిసి బిజెపిని, వైసిపిని గద్దె దించుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి, సిఐటియు నాయకులు గోపి, ఎపి మున్సిపల్ నాయకులు ఎస్.రవి, పారిశుధ్య కార్మికులు, ఇంజినీరింగ్ రంగంలో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కడప నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు, నాయకులు ఓబుల్‌రెడ్డి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. **బద్వేలు :** ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కారం చేసే దిశగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని అన్నారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మెను ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు పొదిలి కదిరయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతు ఓబులేసు, పట్టణ నాయకులు రాజగోపాల్, కెవిపిఎస్ పట్టణ నాయకులు సగిలి రాయప్ప, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మేడ గౌతమి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గంప అనంతమ్మ, రత్తమ్మ, నాయకులు మోక్షమ్మ, బాలమ్మ, మస్తాన్ బీ, రామలక్ష్మమ్మ, డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, జీవి రమణారెడ్డి, చేతివృత్తిదారుల సంఘం నాయకులు గంప సుబ్బరాయుడు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శ్యాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కోశాధికారి కాలువ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, నేలటూరు పాలయ్య, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టి రామయ్య, తేళ్ల కిరణ్, పాతర పెంచల వరప్రసాద్ పాల్గొన్నారు. **మైదుకూరు:** ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో మైదుకూరులో కార్మికులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి జి.చిన్న, లక్ష్మయ్య, శేఖర్, వెంకటసుబ్బయ్య, పుల్లమ్మ, విశ్వనాథం, చిన్న రాముడు, నాగయ్య, పాపారాయుడ, ఓబులమ్మ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** మున్సిపల్ కార్మికులు చేసే పనిని పోలిస్తే ప్రభుత్వం వారికి ఎంత చేసిన తక్కువే అని, వీరి న్యాయమైన కోర్కెలు వైసిపి ప్రభుత్వం తీర్చని పక్షంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం బాధాకరమన్నారు. వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ గౌరవాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి సాల్మన్, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయకుమార్, ఎన్.కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వద్ది బాలుడు, తప్ప మహబూబాషా, టిడిపి నాయకులు గంటా వెంకటేశ్వర్లు, ఖలీల్‌బాషా, తెలుగు యువత అధ్యక్షుడు నల్లబోతుల నాగరాజు, కార్మిక సంఘం అధ్యక్షుడు చంటి, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గుర్రమ్మ, నీతక్క, రమాదేవి, శాంతి, మరియమ్మ, నరసమ్మ, మోహన్, ఓబులేసు, ఉబయ్య, సురేష్, జాకోబు పాల్గొన్నారు.

కడప : మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేస్తున్న నాయకులు

బద్వేలు : మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు సర్వం సిద్ధం

26 జిల్లాల నుంచి 234 ప్రాజెక్టుల ప్రదర్శన
ఏర్పాట్లను పరిశీలించిన డిఇఒ, సైన్స్ అధికారి

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిఇఒ రాఘవరెడ్డి, సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో ఈ నెల 28, 29న నిర్వహించే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు కానున్నారు. మొత్తం 234 ప్రాజెక్టులు ఇందులో ప్రదర్శించనున్నారు. వ్యక్తిగత విభాగంలో 78, గ్రూప్ విభాగంలో 78, టీచర్ విభాగంలో 78 ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. ప్రతి విభాగానికి 5 మంది జ్యూరీ సభ్యులు చెప్పున 15 మంది జ్యూరీ సభ్యులు 234 ప్రాజెక్టులను పరిశిలించనున్నారు. వీటి నుంచి రీజినల్ స్థాయికి 35 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. వ్యక్తిగత విభాగం నుంచి 15 ప్రాజెక్టులు, గ్రూపు నుంచి 10, టీచర్ విభాగం నుంచి 10 ప్రాజెక్టులను రీజనల్ స్థాయికి ఎంపిక చేస్తారు. ఏర్పాట్లను డిఇఒ వై.రాఘవరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న నారాయణ స్వామి

వైసిపితోనే బలిజలకు సమన్యాయం

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలో జిల్లాలో బలిజలకు వైసిపితోనే సమన్యాయం జరిగిందని బలిజ సంఘం నాయకులు స్పష్టం చేశారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వి.పి.నారాయణస్వామి, రాయలసీమ అధ్యక్షులు సమతం రాము, మండల కన్వీనర్ తోట కృష్ణ, వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సుదర్శన్ రాయల్, కో-ఆప్షన్ సభ్యులు పత్తి రాజేశ్వరి మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉన్న లేకున్నా బలిజలకు చేసిన న్యాయం ఏమిటో అందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు రెండు రోజుల ముందు టిడిపి నేత హరిప్రసాద్‌కు అడా చైర్మన్ పదవి ఇచ్చారని, ఆయన కనీసం కుర్చీలో కూడా అవకాశం కూడా లేకుండా చేశారన్నారు. ఇది కేవలం కంటి చూపు చర్యన్నారు. 2014 ఎన్నికల్లో టిడిపి నేత దుర్గాప్రసాద్ పోటీ చేస్తే పార్టీని ధిక్కరించారంటూ పార్టీ ఆయనను సస్పెండ్ చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడా చైర్మన్‌గా సింగసాని గురుమోహన్‌కు ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపిలో బలిజలకు స్థానం లేదని, కేవలం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కడప నగరంలోని కృష్ణ సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహా అభివృద్ధి కోసం డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సుదర్శన్ రాయల్, బలిజ సంఘం నాయకులు బండారు శివకేశవ, బండారు సత్యనారాయణ, బండి నరసింహా బాబు, ఉమామహేశ్వరి, మల్లేశ్వరి, పసుపులేటి భద్రుడు, రామయ్య, నరసింహులు, రఘు, సాంబయ్య, అంగజాల కిరణ్, కృష్ణమూర్తి, అబ్బి శెట్టి వెంకటేశు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన సిఎం జగన్ :'మన్నూరు'

మాట్లాడుతున్న మన్నూర్ అక్బర్

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్ర ప్రజలను ఒక్క ఛాన్స్ ఇవ్వండని సిఎం జగన్మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశాడని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. బుధవారం పాత బస్టాండ్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ కేలెండర్ విడుదల చేస్తానని, కడప స్టీల్ ప్లాంట్, సిపిఎస్ రద్దు, మద్యపానం నిషే ధం, విద్యుత్ ఛార్జీలు పెంచనని, అమరావతి రాజధాని మార్చనని చెప్పి నిట్టనిలువునా మోసం చేశారన్నారు. మోసం చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించారని పేర్కొన్నారు. పేద ప్రజలకు అందుతున్న 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారని తెలిపారు. 14 లక్షల అసైండ్ భూములు కబ్జాకు గురైతే కాపాడలేక చిన్న, సన్న కారు రైతులకు అన్యాయం చేశార న్నారు. చివరకు తన సొంత ఎమ్మెల్యేలు, ఎంపీలను మోసం చేశాడని చెప్పారు. సమావేశంలో టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మైనార్టీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, బాబయ్య పాల్గొన్నారు.

చెకుముకిలో పీస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కడప అర్బన్ : మరియాపురంలోని పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనం, శాస్త్రీయ ఆలోచన, శాస్త్రీయ ఆచరణతో జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2023లో ప్రతిభ చూపారని డైరెక్టర్ సయ్యద్ గౌస్‌పీర్ తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసు స్కూల్ విద్యార్థులు షేక్. మెహనాజ్ 8వ తరగతి మొదటి స్థానం, షేక్. అద్నాన్ రెండవ స్థానం, షేక్. ఇస్మాయిల్, షేక్ అబ్దుల్ అజీజ్ మూడో స్థానంలో నిలిచారని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో కూడా పాల్గొన్నారని, వారికీ సర్టిఫికెట్, మెడల్స్, షీల్డ్ వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి కృషిన సైన్స్ ఉపా ధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న గౌస్‌పీర్

దాచుకున్న సొమ్ము చెల్లింపులో జాప్యం తగదు

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ

నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులు అవసరాల కోసం దాచుకున్న పొదుపు సొమ్మును చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల అనుమానాలు ఉన్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ అన్నారు. బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆరు గంటల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సి డిఎ బకాయిలు రూ.7,382 కోట్లు ఉందని తెలిపారు. కొత్త డిఎ బకాయిలు రూ.4,884 కోట్లు ఉందని చెప్పారు. పిఎఫ్ ఋణాల పార్ట్ ఫైనల్ పేమెంట్లు వెయ్యి కోట్లు ఉందన్నారు. ఎపిజిఎల్ఐ రుణాలు ఫైనల్ పేమెంట్లు రూ.330 కోట్లు, సరెండర్ లీవులు రూ.4,500 కోట్లు మొత్తంగా సుమారు రూ.18,096 కోట్లు ఉందని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు, సహాధ్యక్షులు వై.రవికుమార్, కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహమ్మద్, సి.వి.రమణ, నాయకులు కరీముల్లా, సూర్యకుమార్, శ్రీకాంత్, శివశంకర్, శివకుమార్ రాజు, చంద్రశేఖర్, జావీద్, గోపినాథ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

మాట్లాడుతున్న అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి-కడప : మహిళ సాధి కారతకు ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. కడప నగరంలోని వైయస్సార్ ఆడిటోరియంలో బుధవారం వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు జాషువా ఆధ్వర్యంలో ఆర్‌పిల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత ముఖ్యమంత్రితోనే సాధ్యమ యిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు షంశీర్, చెన్నయ్య, చాక్లెట్ గౌస్, జహీర్, బండి ప్రసాద్, షఫీ, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, నగర మహిళా అధ్యక్షులు వెంకట సుబ్బమ్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సమరనాథ్‌రెడ్డి, నాయకులు సుభాన్‌బాషా, మనోజ్, పల్లెకొండు సంపత్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న విఆర్‌ఎలు

నేడు కలెక్టరేట్ ఎదుట విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తమ సమస్యల పరిష్కారం కోరుతూ విఆర్‌ఎలు గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్ఎ) ప్రొద్దుటూరు అధ్యక్షుడు ఆర్.చిన్న మునెయ్య పేర్కొన్నారు. ఆ మేరకు ఆయన బుధవారం తహశీల్దార్ నజీర్ అహ్మద్‌కు అనుమతి కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నమునయ్య మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రెవెన్యూ శాఖలో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. శాఖ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామంలో నివసిస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కరించడం, వారికి అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. పేరుకు మాత్రం పార్ట్ టైం ఉద్యోగులం అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కె.దానం, బి.చంద్రహాస్ పాల్గొన్నారు.

తపాలా కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎపి రాష్ట్ర పోస్టల్ సర్కిల్ ఎపిఎంజీ శివ నాగ రాజు బుధవారం కడప ప్రధాన తపాలా కార్యాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. పిఎల్ఐ ఆర్‌పిఎల్ఐ ఫైల్స్ తనిఖీ చేశారు. చిన్న మొత్తాల పొదుపు ఏజెంట్లు, సిబ్బందితో సమావేశమయ్యారు. బాగా ప్రజలతో మమేకం అవ్వాలని కోరారు. అనంతరం శివ నాగరాజు సన్మానించారు. ఆయనతో పాటు కడప పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్, ఏఎస్పీలు భాస్కర్‌రెడ్డి, రెడ్డి భాషా, సర్కిల్ పిఎల్ఐ ప్రాజెక్ట్ మేనేజర్ అచ్యుత్ కుమార్, పోస్ట్ మాస్టర్ మూర్తి, పిఎల్ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్ పాల్గొన్నారు.

నాగరాజును సన్మానిస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలో పారిశుధ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి అధికారులకు సూచించారు. ఎంపిపి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు గ్రామాల్లో మరుగుదొడ్లు, డ్రయినేజీ వ్యవస్థలు చాలా దారు ణంగా ఉన్నాయని తెలిపారు. ఇందుకు ఎంపిపి స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ రమాకుమారి, జడ్‌పిటిసి కృష్ణయ్య, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

- మండల సచివాలయ కన్వీనర్ చింతాటి సుమంత్

ప్రజాశక్తి - ముద్దనూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తూ.. ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేరవేస్తున్నారని మండల సచివాలయ కన్వీనర్, యూత్ అధ్యక్షులు చింతాటి సుమంత్ యాదవ్ అన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజాసంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలకు వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి సిఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని కొనియాడారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. సిఎం జగన్, ఎంపి అవినాష్‌రెడ్డి సహకారాలతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ మండలాల్లో ఎమ్మెల్యే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. తాను పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును వైసిపికి వేసి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని సుమంత్ యాదవ్ ప్రజలను కోరారు.

కత్తులూరులో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

ప్రజాశక్తి - వేంపల్లె

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని కత్తులూరు సచివాలయం పరిధిలో బుధవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రసాద్‌రెడ్డి ప్రారభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలవల్ల గుర్తింపు వస్తుందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా సంబరాలు ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసిపి నేతలు పాల్గొన్నారు.

పాఠకులతో గ్రంథాలయాధికారి శివశంకర్‌రెడ్డి

పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో ఉన్న మినీ లైబ్రరీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చాపాడు గ్రంథాలయ శాఖ అధికారి జె శివశంకర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో మినీ గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయశాఖ తరపున మినీ సెంటర్లకు వార్తాపత్రికలు, విజ్ఞాన, వినోద పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. పాఠకులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిడిసి రవిశంకర్‌రెడ్డి, రవి, పాఠకులు పాల్గొన్నారు

సినిమా హాల్‌ను పునఃప్రారంభించిన లిల్లీ టీం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ఎస్ఎస్‌వి సినిమా హాల్‌ను బుధవారం లిల్లీ మూవీ టీం పునఃప్రారంభించింది. దాదాపు 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్ఎస్‌వి సినిమా హాల్ (పాతహాల్)ను అత్యాధునిక ప్రొజెక్టర్, స్క్రీన్, కుర్చీలు, ఎసి వంటి కొత్త హంగులతో తయారు చేయించారు. ఈ సందర్భంగా లిల్లీ సినిమాను విడుదల చేశారు. లిల్లీ సినిమాలోని చైల్డ్ ఆర్టిస్ట్ నేహా సినిమా హాల్‌ను ప్రారంభించారు. లిల్లీ సినిమా చూసేందుకు పిల్లలు, పెద్దలు థియేటర్ వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎర్రగుంట్లకు చెందిన ప్రముఖ నటుడు సింగం మహేష్, చైల్డ్ ఆర్టిస్ట్ నేహా పాల్గొనడంతో ప్రజలు వారితో సెల్ఫీల కోసం ఎగబడ్డారు. కార్యక్రమంలో లిల్లీ సినిమా ప్రొడ్యూసర్ బాబురెడ్డి, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు.

సినిమా హాల్‌ను ప్రారంభిస్తున్న చైల్డ్ ఆర్టిస్ట్ నేహా

బస్సులు నిలపక.. పాఠశాలలకు వెళ్లలేక

సకాలంలో చేరుకోలేక విద్యార్థులు, ప్రయాణికుల్లో ఆందోళన.. ఉన్నతాధికారులు స్పందించాలని విన్నపం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రవాణా రంగంలోనే అతిపెద్ద సంస్థ. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే తమ సంస్థ ముఖ్యఉద్దేశం. ప్రయాణికులే ఆర్‌టిసికి మూల స్తంభాలాంటివారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న సంస్థ ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడంలో విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. ఆర్‌టిసి సంస్థలో ప్రయివేట్ అద్దె బస్సులో రావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఆగవలసిన చోట (స్టేజి) ప్రయాణికులు ఉంటున్నా బస్సులు నిలపడంలేదు. కండక్టర్లు కూడా ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. డ్రైవర్లకే వత్తాసు పలుకుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కళాశాల, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సులు నిలపకపోవడంతో వారు సకాలంలో విద్యాసంస్థలకు వెళ్లలేకపోతున్నారు. కడప- మైదుకూరు మార్గంలో ఆర్‌టిసి సంస్థ బస్సుల కంటే అద్దె బస్సులే అధికంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గంలో బస్సులు సక్రమంగా ఆపడం లేదని ప్రయాణికులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కుమ్మరికొట్టాల వద్ద బస్సులు సక్రమంగా ఆపడంలేదని ఆ ప్రాంత విద్యార్థులు ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. సమస్యపై పలుమార్లు

బస్సులు నిలపడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

మైదుకూరు ఆర్‌టిసి డిపో అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు ఏమాత్రం లేవు. ఇప్పటికైనా సంస్థ ఉన్నతాధికారులు, ఆర్‌టిసి సంస్థ చైర్మన్, కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, సకాలంలో విద్యాసంస్థలకు వెళ్లేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు. స్టేజిల వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే చేర్చారని కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలన గ్రామస్థాయి నుండి అమలవుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానికంగానే పరిష్కారం అవుతున్నాయన్నారు. సచివాలయ పరిధిలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మడూరు గ్రామంలో రూ.18.85 కోట్లు సంక్షేమం, అభివృద్ధి ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ ద్వారా అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ విజయ్‌రామరాజు మాట్లాడుతూ గ్రామంలో జగనన్న హౌసింగ్ కాలనీ చాలా బాగుందని హర్షం వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యక అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నామని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా చాలామందికి షుగర్, బిపి వంటి ఆరోగ్య సమస్యలు బయటపడ్డాయని తెలిపారు. బాల్యవివాహాలపై స్థానిక అధికారులు బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కృషి చేసిన పిఆర్ ఎఇ ఈశ్వరయ్యను కలెక్టర్ సన్మానించారు. ఆరోగ్య శ్రీ కార్డులు, ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భరద్వాజ్, ఆర్డీవో శ్రీనివాసులు, పిఆర్ ఇఇ రామచంద్రారెడ్డి, డిఇ మల్లేశ్వర్ రెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య , ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ యామిని, ఈఓపీఆర్డి రాధాకృష్ణ వేణి, వ్యవ సాయ అధికారి మ్యాగీ, మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, వైసీపీ నాయ కులు రాజశేఖర్ రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వేమారెడ్డి, శివచంద్రారెడ్డి, రమణారెడ్డి, నరసింహారెడ్డి, మన్సూర్, పంచాయతీ కార్యదర్శి బాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలకు తక్షణమే పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

గత పాలకులు ఇందిరానగర్ సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల 11కెవి విద్యుత్తు తీగలు గృహాల మధ్య ఉన్నాయని, సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపవరం పంచాయతీ ఇందిరానగర్-2లో ఎమ్మెల్యే రాచమల్లు పర్యటించారు. స్థానికంగా ఉన్న విద్యుత్ తీగెల సమస్యను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే రాచమల్లు విద్యుత్ అధికారులను అప్రమత్తం చేస్తూ తక్షణం పనులు చేయాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల మార్పునకు రు.3 లక్షల ఖర్చవుతున్నట్లు.. ఇందులో భాగంగా దాదాపు 6 విద్యుత్ స్తంభాలు మార్చాలని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. గత పాలకులు ఇక్కడి ప్రజా సమస్యలను విస్మరించారని తెలిపారు. గురువారం డబ్బులు చెల్లించి త్వరలో పనులు పూర్తి చేస్తామని, అలాగే 20ఏళ్ల క్రితం నిర్మించిన సిసి రోడ్డును పునరుద్ధరించడానికి తగు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే రాచమల్లు హామీ

ఇందిరానగర్ ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ఇచ్చారు. కార్యక్రమంలో మండల జెఎసి కన్వీనర్ ఓబయ్య, కొండయ్య, విద్యుత్ ఎడిఇ వి.జి.శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులతో ప్రజలకు అవస్థలు

ప్రజాశక్తి - వేంపల్లె

రోడ్డు విస్తరణ పనులు అస్తవ్యస్తంగా చేస్తుడడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, టిడిపి నాయకులు డివి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు ఒక ప్రణాళికాబద్ధంగా చేయకపోవడంతో దుకాణాదారులు, వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఒక వైపుగా పనులు చేయకపోవడంతో రహదారి వెంట వెళుతున్న ప్రజలు నరకయాతన పడుతున్నారని తెలిపారు. రోడ్డు వెడల్పు పనులు కోసం డ్రయినేజీ కాలువలు అక్కడక్కడా చేస్తుడడంతో ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. పులివెందుల, కడప రోడ్డులో వెళ్లే వారికి దుమ్ము, ధూళితో రోగులబారిన పడుతున్నారని తెలిపారు. పనులు జరిగే సమయంలో ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు సూచిక బోర్డులు పెట్టాల్సి ఉండగా.. అవి ఎక్కడా కన్పించడం లేదన్నారు. పనులు కూడా నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపించారు. కాలువ కోసం తీసిన మట్టిని తొలగించకపోవడంతో పెద్ద వాహనాలు, బస్సులు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాయని వివరించారు. అధికారులు ప్రజల కష్టాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విపరీతంగా దుమ్ము, ధూళి వస్తుం డ డంతో వ్యాపారులు తమ దుకాణాలను తెరవలేకపోతున్నారని తెలిపారు. ప్రమాదాలు జరగక ముందే కాంట్రాక్టర్లు, అధికారులు జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు. పనులు త్వరగా పూర్తిచేసి కష్టాలను తొలగించాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు

ప్రజలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ఆడుకుంటోందని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని విధాలా విద్యార్థులు, నిరుద్యోగులతో ఏదోక విధంగా ఆడుకుంటూనే ఉందన్నారు. షరతులతో కూడిన అమ్మఒడి విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. చాలాచోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేవన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసగిస్తూనే ఉందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన విభజన హామీలను కూడా బిజెపికి తాకట్టు పెట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో ఆడుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. విలేకరుల సమావేశంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు మహేష్, నాని పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

శుక్రవారం జరిగే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ పరిధిలోని రోగులకు ఆరోన్ క్లినిక్ యాజమాన్యం శామ్యూల్‌రాజ్ కోరారు. ఆ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక క్లినిక్ వద్ద ఆయన మాట్లాడుతూ ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ కర్నూల్, ఆరోన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఈనెల 29న శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహి స్తున్నామన్నారు. ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కె.నవీన్‌కుమార్, కార్డియాలజీ డాక్టర్ టి.నాగేంద్రప్రసాద్ ఉచిత మెగా వైద్య శిబిరానికి వస్తున్నారన్నారు. బిపి, షుగర్ టెస్ట్, ఇసిజి 2డి, ఎకో వంటి పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారన్నారు. తాడిపత్రి రోడ్డు బాలాజీ హై స్కూల్ పక్కన ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. వివరాలకు 94400 94362, 91212 99022/14 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

రెవెన్యూ సమస్యలపై 29న స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని వేమారెడ్డి అన్నసత్రంలో ఈనెల 29న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఉంటుందని తహశీల్దార్ సువర్ణ తెలిపారు. బద్వేల్ ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉండడం వల్ల ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనిద్వారా 50శాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. అక్కడ పరిష్కారం కానీ సమస్యలను వారం, పది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. మండలంలోని ప్రజలు తమ రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు ఎస్.రఘురామిరెడ్డి, ఎంపిపి వీర నారాయణరెడ్డి, జడ్‌పిటిసి రామ గోవిందరెడ్డి హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త రవికుమార్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పులివెందులకు చెందిన కొత్త రవికుమార్ ఎన్నిక య్యారు. ఆ మేరకు ఎన్నికల పరి శీలకులు తిరు వీధుల ప్రకాశ రావు, ముడియం రమణ, ఎన్నికల అధికారులు వెంకట సుబ్బయ్య, ప్రసాద్ ప్రకటించారు. కడప కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం జరిగిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల ఎన్నికలో కొత్త రవికుమార్‌కు 18 ఓట్లు రాగా.. ప్రొద్దు టూరుకు చెందిన కామిశెట్టి కృష్ణమూర్తికి10 ఓట్లు వచ్చాయి. అధ్యక్ష స్థానా నికి పోటీ చేసిన మరో అభ్యర్థి జమ్మలమడుగుకు చెందిన రాధా మనోహర్‌కు ఒక్క ఓటూ దక్కలేదు. కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య జిల్లా సంఘం సభ్యులుగా పరిగణించిన 33 మంది సభ్యులలో 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు కొత్త రవికుమార్‌ను ఆయన అభిమానులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

నియామకపత్రాన్ని అందుకుంటున్న కొత్త రవికుమార్

ఎస్.నాగిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ గుమ్మా లక్ష్మిరెడ్డి

మెరుగైన సేవలు అందిస్తాం

ప్రజాశక్తి - ఖాజీపేట

జిల్లాలోని శైవ క్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన నాగ నాథేశ్వర ఆలయ కోనకు వచ్చే భక్తులు, యాత్రికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆలయ పాలకమండలి కృషి చేస్తుందని ఆలయ చైర్మన్ గుమ్మా లక్ష్మిరెడ్డి అన్నారు. నాగ నాథేశ్వరకోన ఆలయ చైర్మన్ ఎన్నిక బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి విచ్చేశారు. ఆలయ చైర్మన్‌గా మరోమారు గుమ్మా లక్ష్మిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, ఆంజనేయు కొట్టల సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, కొండారెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, గోపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, హాఫిజుల్లా పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, సర్పంచ్ రమణారెడ్డి

రామాలయానికి రూ.5 లక్షలు వితరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని బొజ్జవారిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి గ్రామ సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో రామాలయ గుడికి రూ.5లక్షల నగదు అందజేశారు. గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బొజ్జవారిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించిన సందర్భంగా ఆ గ్రామవాసులు తమ ఊరిలో శ్రీరాముని గుడి లేదని ఆయన దృష్టికి తెచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ నిర్మాణంలో మీకు అయ్యే ఖర్చులో తాను కూడా కొంత డబ్బు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం బుధవారం రాచమల్లు రమాదేవి ద్వారా ఆ గ్రామంలో నిర్మించిన రామాలయం వద్ద ఆలయ పెద్దలకు రూ.5 లక్షలు అందించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, సోమలవారిపల్లి పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి, జిల్లా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొండ ధనలక్ష్మి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుమ్మళ్ల పద్మ, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, ఎంపిటిసి మాదవి, మాజీ ఎంపిటిసి హేమలత, కన్వీనర్లు ఫక్రుద్దీన్, వెంకట రమణ, వెంకట సుబ్బారెడ్డి, ఆలయ పెద్దలు చెన్నారెడ్డి, ప్రతాపరెడ్డి, బాబు రావు,ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలతో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

చంద్రబాబుతోనే సుపరిపాలన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమవుతుందని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో బుధవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధితోపాటు యువతకు ఉపాధి రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో మీరందరూ ఆశీర్వదిస్తే టిడిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో 15వార్డు మాజీ కౌన్సిలర్ బాతుబోయిన సుబ్బారావు, జనసేన మురళి, గాండ్ల సుధాకర్, 9 వార్డు కరిముల్లా, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బండి విజయభాస్కర్‌రెడ్డి, ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, వినాకమయ్య, జమ్మయ్య, రాముడు, ప్రొద్దుటూరు రూలర్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్, రవి, పట్టణ ఐటీడీపీ ఇన్‌ఛార్జి షంషుద్దీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్న భూపేష్‌రెడ్డి

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని నాలుగో కౌన్సిల్ వార్డులో బుధవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి గడపకు తిరుగుతూ సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాల ద్వారా ప్రజలకు చేకూరే లబ్ధి గురించి ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి జయరామిరెడ్డి, మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాయకులు జంగంరెడ్డి, జగదీష్‌రెడ్డి, వెంకటేష్, పుల్లారెడ్డి, బయపురెడ్డి, రమేష్‌రెడ్డి, శివారెడ్డి, సేట్, నిర్జీ షరీఫ్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో భారతి సిమెంట్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు విశేషస్పందన లభించింది. భారతి సిమెంట్ సహకారంతో పుష్పగిరి హాస్పిటల్ కడప ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 350 మంది కంటి పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 150 మందికి కంటి అద్దాలను కూడా ఉచితంగా అందించినట్లు భారతి సిమెంట్ హెచ్ఆర్ మేనేజర్ భార్గవ్‌రెడ్డి తెలిపారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్ కుమార్, సూపర్వైజర్ అమర్నాద్‌రెడ్డి, భారతి సిమెంట్స్ హెడ్ సాయి రమేష్, హెచ్ఆర్ గోపాల్‌రెడ్డి, వైసిపి జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి దండే రవిప్రకాష్ పాల్గొన్నారు.